
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 21-03-2024 సంపుటి : 19 సంచిక : 299 పేజీలు : 210 రూ॥ 6.00

## మాయా ప్రపంచపు మైనింగ్ రాజ్యం ఎపిసోడ్ - 2




## కోట చుట్టూ కోట్లల్లో గ్రానైట్ వ్యాపారం!




# ప్రజల ప్రాణాలు గాలిలో..
# గ్రానైట్ వ్యాపారం కోట్లలో..




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




పూర్తి వార్తా 8 వ పేజీలో


కొండ కోణల్లో ఏం దాగి వుందంటే చరిత్ర ఆనవాళ్లుంటాయని చెప్పుకునే వాళ్లు... కానీ ఇప్పుడు కొండ కోనల్లో గ్రానైట్ వుంటుంది. దాని విలువ కోట్లలో వుంటుంది. వ్యాపారం చేస్తే లెక్కలేనంత లాభం వస్తుంది. చరిత్రదేముంది చింపేస్తే చిరిగిపోతుంది. కొండను చూస్తూ కూర్చుంటే ఏమొస్తుంది? తవ్వితే బంగారు కొండ మన సొంతమౌతుంది. అమ్ముకుంటే కోట్ల సొమ్ము వచ్చి పడుతుంది. కొండే, కదా! బండే కదా? అని పూర్వీకులు వదిలేసి, పర్యావరణం కోసం తపించారు. ప్రకృతిని కాపాడుకున్నారు. మరి ఇప్పుడు విధ్వంసమే అభివృద్ధి అవుతోంది. ప్రగతికి మార్గమౌతోంది. పరిమితికి మించి ఆదాయానికి వనరుగా మారుతోంది. కొండను తవ్వి అమ్ముకున్నా సంపదే...తర్వాత చదును చేసి బిల్డింగులు కట్టినా సంపదే... ప్రకృతి విధ్వంసమైతే మనకేంది... తర్వాత తరాలు ఏమైతే మనకేంది...ఇదీ గ్రానైట్ వ్యాపారుల ఆలోచన...





- ఎలగందుల కోటను ఆగం చేస్తున్నారు!
- కాపాడాల్సిన పాలకులే చోద్యం చూస్తున్నారు.
- తెలుగు చరిత్రకు ఆనవాలే ఎలగందుల.
- తొలి తెలుగు రాజుల గూడే కరీంనగర్ జిల్లా.
- శాతవాహనుల కాలం తొలి తెలుగు వైభవం.
- పర్యావరణాన్ని పాడుచేస్తున్నారు?
- ఎలగందులలో ఇంకేం మిగిలిందులా?
- ఊరును దుమ్ముతో నింపుతున్నారు.
- చెరువును చెరబట్టి రాళ్లతో పూడ్చుతున్నారు.
- చారిత్రక ఆనవాలు తుడిచేస్తున్నారు.
- మంచినీటి చెరువును మట్టిలో కలిపేస్తున్నారు.
- మత్స్య కారుల పొట్ట కొడుతున్నారు.
- వారి జీవనోపాధిని ధ్వంసం చేస్తున్నారు.
- నోటి కాడి కూడును లాగేసుకుంటున్నారు.
- పర్యావరణం ప్రభుత్వాలకు పట్టడం లేదు.
- చారిత్రక ఆనవాలు కాపాడాలన్న సోయి లేదు.
- జీవన విధ్వంసమేనా అభివృద్ధి మంత్రం.
- చరిత్రను కాపాడలేరు..ప్రజలను బతకనీయరు.



**పర్యావరణం పరాధీనం..గ్రానైట్ వ్యాపార విశృంఖలత్వం.**

**ఎలగందుల కోట కింద చరిత్రను సమాధి చేస్తున్నారు.**

19 ANNIVERSARY YEAR
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్

నిర్భయమైన వార్తల నిజరూపం
నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES
Scan QR to hear and read this news in our Natidhatri
Thursday 21-03-2024 Vol: 19 Issue: 299 Pages :10 Rs 6.00

## Do you want to purchase a House in Hyderabad Episode - 3







# What happened in Road No-14 Banjara Hills?

- Now bulldozers are coming
- Look at the episode of Bhagyanagar Studio
- 'Kabja kahani' of Raghavendra constructions
- Officials collude with builders
- Money bags to leaders
- Rs.lakhs to leaders and officials. Rs.Crores for some people
- Illegally construction of Apartments
- 20feet 'Nala' shrink into 4feet.
- Government land behind studio disappeared.
- At that time we are not there: officials
- If government orders we will dismantle: Officials
- It is not concerned to us: leaders
- It is better to dismantle: people
- They want to punish the corrupt officials and leaders



Hyderabad, Netidhathri :

It is Banjara Hills Road No: 14. Once this place was covered with full of stones. Now it transformed into a place where wealthy people live. That was the period of Chief Minister Chenna Reddy. At that time South India cine awards function was going on in Chennai. Received invitation from Cine personalities, Chenna Reddy attended that meeting. Speaking on that occasion he invited cine personalities to shift film industry to Hyderabad. He also assured them, if they come all facilities including land will be provided by the Government. He also told them that

19th ANNIVERSARY YEAR

నేటిధాత్రి

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

గురువారం | 21-03-2024 | సంపుటి : 19 | సంచిక : 299 | పేజీలు : 10 | రూ॥ 6.00



## మే 24న పాలీసెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్




**హైదరాబాద్, నేటిధాత్రి:**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను వాయిదా వేస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం మే 17న పాలీసెట్ నిర్వహించాల్సి ఉన్నది. ఎంట్రెన్స్ టెస్ట్‌ను మే 24వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, శిక్షణ మండలి కార్యదర్శి ఏ పుల్లయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తెలంగాణలో నాలుగో విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది.

## సార్లూ.. మీపై కేసెందుకు పెట్టొద్దు?

# సెలబ్రిటీల ప్రకటనల మాయ!










- భూమి ఎక్కడుందో కూడా తెలియకుండా స్టూడియోల్లో నటన.
- భూదాన్ భూముల్లో ,చెరువుల్లో, కుంటల్లో ,ఏ భూముల్లో అపార్ట్మెంట్లు కడుతున్నారో కూడా తెలియకుండా ప్రకటనలో నటిస్తున్నారు.
- స్టార్లను చూసి మోసపోకండి.
- మన డబ్బులే స్టార్ల ప్రకటనలకు వెదజల్లుతారు.
- ప్రజలు కష్టపడి కూడబెట్టుకున్నది కొల్లగొడతారు.
- అదును చూసి బోర్డులు తిప్పేస్తారు.
- జనం మోసపోతారు...స్టార్లు చేతులు దులుపుకుంటారు.

త్వరలో మీ "నేటిధాత్రి"లో "సెలబ్రిటీలు" ప్రచారం చేసిన "వెంచర్లు", "అప్పార్టుమెంట్లు", "ఫార్మ్ లాండ్స్"లలో ఉన్న అవకతవకలు "ఎక్స్ క్లూజివ్‌గా"







## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

### హాజరైన సీఎం రేవంత్, పలువురు మంత్రులు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీష్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్టపి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్మ ఆయన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం



మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.



## రైతులంటే మీకెందుకింత చిన్నచూపు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, నేటధాత్రి:**
రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. దిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా అంటూ విమర్శలు సంధించారు. ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారాస పోరాడుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి

### మెట్‌పల్లి జడ్పీటీసీ భర్తపై కేసు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి జడ్పీటీసీ భర్త కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డిపై కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. గతంలో బీఆర్ఎస్ కార్యకర్త గొర్రె మల్లేశంపై జడ్పీటీసీ భర్త దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలు కల్వకుంట్ల సంజయ్, బాజిరెడ్డి గోవర్దన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది. లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు.

## వంద రోజుల పాలనలో దందాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదు



- ఢిల్లీకి మూటలు మోయడంలోనే నేతల బిజీ
- మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి:** వంద రోజుల కాంగ్రెస్ పాలనలో వసూళ్లు, దందాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సీఎం స్థాయి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతూ ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్‌పై మండిపడ్డారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గర్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రెండు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తుంటే ఏ ఒక్క మంత్రికి, ఎమ్మెల్యేలకు సోయలేదన్నారు. రెండు తడులు నీళ్లు అందిస్తే పంటలు గట్టెక్కేవి, కానీ, జిల్లా మంత్రులకు ఆ ఆలోచన లేదన్నారు. రైస్ మిల్లర్లను, క్రషర్ ఓనర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. జిల్లా మంత్రులు ఇసుక దందాలో తలమునకులయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు ప్రభుత్వ పరంగా ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదని మండిపడ్డారు. కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎవరా.. 'ఇసుక'సుర?




- సహకరిస్తున్న ఆ ఇద్దరు ఎవరు?
- కాటారం మలహార్ లో పట్టుకున్న లారీలు ఎవరివి?
- ఒక్కో లారీకి పదివేలు తీసుకున్న అధికారులెవరు?
- ఆ ఇద్దరు అధికారులు ఆ బడానేతకు ఎలా అనుచరులు?
- జీరో దందా ఎవరిది...లంచాలు ఎవరి జేబుల్లోకి...








**నేటిధాత్రి, హైదరాబాద్ :**
ఎవరు అధికారంలో వుంటే వాళ్లదే రాజ్యం...బోజ్యం. ఒక్కసారి పవర్ చేతిలోకి వస్తే చాలు అడ్డూ, అదుపూ లేని సంపాదనకు తెగబడటమే నాయకులు అలవాటు చేసుకుంటున్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రజలు, విలువలు. అధికారం మారితే ఆదాయాలు, సంపాదనలు. ఎంచుకునేవి మార్గాలు. జీరో దందాలు చేయడం బాగా అలవాటు చేసుకుంటున్నారు. అవి ఆనవాయితీ మార్చుకుంటున్నారు. అలాంటి బాగోతం భూపాలపల్లిలో జీరో ఇసుక దందా జోరుగా సాగుతోంది. అందరికీ తెలుసు. అయినా కళ్లు మూసుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జీరో ఇసుక దందా అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. ఎవరు అధికారంలో వుంటే వాళ్లకు వంత పాడడం, అనుకూలంగా వ్యవహరించడం అధికారులు అలవాటు చేసుకున్నారు. లేకుంటే గత ప్రభుత్వం హయాంలో జరిగిన వాటిని తవ్వి తీస్తారు. వెలుగులోకి తెస్తారు. అందుకే ఎవరు అధికారంలో వుండి తవ్వి తీసుకునే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తుంటారు. నాలుగు పైసలు పోగేసుకుంటారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఉద్యోగాలకు ఢోకా లేకుండా చూసుకుంటారు. కానీ ప్రజా ధనం దుర్వినియోగమౌతుందన్నది మాత్రం పట్టించుకోరు. దాంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఓ బడా నాయకుడి అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయులుగా సాగుతోంది. అయితే గత రెండు రోజుల నుండి కాటారం సీఐ నాగార్జున రావు ఆరు లారీలను సీజ్ చేశారు. ఆ లారీలు సదరు నాయకుడివి అని తెలుస్తుంది. అడుగడుగునా చెక్ పోస్ట్‌లున్నా ఆ నాయకుడికి రోజుకి 15నుంచి 20 లారీలు జీరో దందాలో ఎలాంటి వే బిల్లులు లేకుండా లారీకి పదివేల రూపాయలు తీసుకుంటూ ఆ ఇద్దరు అధికారులు వదిలేస్తున్నారు ఆ నేత లారీలకు ఎలాంటి ఆటంకం వుండదు. అందుకు ఓ ఇద్దరు అధికారులు సహకరిస్తున్నారని ప్రచారం. ఆ నాయకుని వెనుక ఉన్న ఆ ఇద్దరు అధికారులు ఎవరు? ఆ రెండు మండలాల నుండి జీరో దందా ఇసుక నడిపించడానికి ఇన్ని నెలల నుండి అధికారులు ఎందుకు సహకరిస్తున్నారు.



ఆ నాయకునికి ఎందుకు భయపడుతున్నారు. అధికార పార్టీకి చెందిన ఆ నాయకుడి పర్సనల్ ఫోన్ ఆ ఇద్దరి అధికారుల పర్సనల్ ఫోన్లు రికార్డులు తీస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఇసుక జీరో దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
21-03-2024 గురువారం

## గవర్నర్ ప్రమాణ స్వీకారానికి హాజరైన వనపర్తి అనూప్ చక్రవర్తి



**వనపర్తి నేటిదాత్రి:**
తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సి పి రాధాకృష్ణ హైదరాబాద్ రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు . వనపర్తి పట్టణానికి చెందిన న్యాయవాది అయిత కృష్ణ మోహన్ కుమారుడు టీటీడీ బోర్డు లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అనుప్ చక్రవర్తికి రాజ్ భవన్ నుండి ఆహ్వానం అందింది ఈ మేరకు ఆయన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు పూలే బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు

# అరెస్ట్ అక్రమం అంటున్న ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తన అరెస్ట్ అక్రమమని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్?ను స్వీకరించిన అత్యున్నత ధర్మాసనం ఎల్లుండి విచారణకు ఆదేశించింది. దీనిపై త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టనున్నారు. ఈడీని ప్రతివాదులుగా చేరుస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు ఎమ్మెల్సీ కవిత. సుప్రీంలో తాజాగా వేసిన పిటిషన్‌లో సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తన అరెస్ట్ అక్రమమని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్?ను స్వీకరించిన అత్యున్నత ధర్మాసనం ఎల్లుండి విచారణకు ఆదేశించింది. దీనిపై త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టనున్నారు. ఈడీని ప్రతివాదులుగా చేరుస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు ఎమ్మెల్సీ కవిత. సుప్రీంలో తాజాగా వేసిన పిటిషన్‌లో సంచలన ఆరోపణలు చేశారు. నేతల ఆదేశాలతోనే ఈడీ తనను అరెస్టు చేసిందంటున్నారు. అరెస్ట్ చేయిస్తామని కొందరు నేతలు బహిరంగంగా ప్రకటించారని ఎమ్మెల్సీ కవిత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా కావాలని ఈ కేసులో తనను ఇరికించేలా ఈడీ ప్లాన్ చేసిందని ఆరోపిస్తున్నారు. కొందరు నిందితుల స్టేట్‌మెంట్ల ఆధారంగా ఇరికించారన్న కవిత.. చార్జ్‌షీట్లలో ఎక్కడా తనను నిందితురాలుగా పేర్కొనలేదని స్పష్టం చేస్తున్నారు. ఈడీ ఏకపక్షంగా, నియంతృత్వంగా వ్యవహరించిందని ఆరోపించారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుం డా ఢిల్లీకి తరలించింది, ఈడీ రిమాండ్ ను రద్దుచేసి తనను విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌లో సుప్రీం కోర్టును కోరారు.

## రాజకీయంగా అనగదొక్కేందుకే..అవాస్తవ ప్రచారాలు



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చైన్ పాక గ్రామంలో బుధవారం రోజున డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమక్షంలో జడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ రాజకీయాల లబ్ధి కోసం, నిజనిరూపణ లేని అవాస్తవాలను సృష్టించి రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైన్ పాక గ్రామంలో నిరుపేదలైన 20 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది.గ్రామస్తుల కోరిక మేరకు స్పీకర్ మధుసూదనాచారి హయంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు గత ఎమ్మెల్యే రమణారెడ్డి పిరియడ్ కాలవ్యవధిలో గృహ నిర్మాణ వస్తువులు పెరగడం వలన కాంట్రాక్టర్, గ్రామ లబ్ధిదారులు కలిసి చేసుకునే ఒప్పందం ప్రకారం. 1లక్ష రూపాయలు అదనంగా చెల్లిస్తే కట్టిస్తే ఇస్తానని కాంట్రాక్టర్ అన్నారు. కానీ కొంతమంది రాజకీయ లబ్ధి కొరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకోసం జడ్పిటిసి గొర్రె సాగర్ పై బురద జల్లి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. నిజమైన వాస్తవాలను నిరూపించి వార్తలను ప్రచురించాలని అవాస్తవాలను ప్రచారం చేసి పూట గడుపుకునే వారు ఇదేమి జర్నలిజం అని ప్రశ్నించారు. ఇండ్ల మంజూరు ఆన్లైన్లో లేవని, అక్రమంగానే డబ్బులు వసూలు చేశారని వచ్చిన ఆరోపణలు అవాస్తవమని, గ్రామస్తుల కోరిక మేరకు అవాస్తవమైన వార్త ప్రచురణ కావడంతో విచారణకు నేను సిద్ధమని సవాల్ విసిరారు. ఏమి తెలియని అమాయక ప్రజలను నా పైన ఉసిగొలిపి అవాస్తవ వార్తలను ప్రచురించడం సరికాదని, పరువు దావ నష్టం కింద ఫిర్యాదులు చేస్తానని అన్నారు, అలాగే లబ్ధిదారులకు ఇల్ల నిర్మాణం ఈ ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంల పిఎసి ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,ఎంపీటీసీ భూక్యా సుజాత రాజు నాయక్ , జంబల తిరుపతి మండల నాయకులు కూర మహిపాల్ రెడ్డి క ర్రే అశోక్ రెడ్డి, పుట్టపాక మహేందర్, పువ్వాటి వెంకన్న పిట్ట సురేష్, లావుడియా రాజు నాయక్, బానోత్ శ్రీనునాయక్, భూక్యా మోహన్, కసర్ల దేవేందర్, దాసరి తిరుపతి బోగం అశోక్, పల్లె శశిధర్ రెడ్డి, దమేర రాజు, దరవత్ రాజు, నాయక్ రాకేష్, బొజ్జపెల్లి వినోద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బండపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు



**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతిరూపంగా కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నేటినుండి మార్చి 25 వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని ముగింపు రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు శ్రీకాంత్ చారి తెలిపారు, మండల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

➤అంగన్వాడీ సూపర్వైజర్ రజిత



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సూపర్వైజర్ రజిత అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్ల అధ్యక్షతన పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అంగన్వాడీ సూపర్వైజర్ రజిత గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలనుద్దేశించి మాట్లాడారు. గడుస్తున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ



ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే..అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు..బొమ్మలు వేయించడం..మాట్లాడించడం..ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. మార్చి 8 నుంచి 23 వరకు అన్ని గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో, సెక్టర్ లెవెల్, ప్రాజెక్టు లెవెల్ లో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సబ్ సెంటర్ లెవెల్ లో బాలింతలకు, చిన్నారులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ మరియు హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అశ్విని, ధనలక్ష్మి, శ్రీవాణి, కృష్ణవేణి, రాధ, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, మహిళలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో ఏలేటి రమాదేవి–రాజిరెడ్డి దంపతుల కుమార్తె రమ్యారెడ్డి–మధుకర్ రెడ్డి దంపతుల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నూతన వధూవరులకు అక్షింతలు వేసి..ఆశీర్వదించారు. కలకాలం నిండు నూరేళ్లు..సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు, బీఆర్ఎస్ పార్టీ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఏలేటి నరసింహారెడ్డి, కో ఆప్షన్స్ సభ్యుడు రహీం బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ కు ఆత్మీయ సన్మానం

♦ శాలువాతో ఘనంగా సత్కరిస్తున్న కొండా యువసేన జిల్లా అధ్యక్షుడు గజవెల్లి అర్జున్




**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
ఇటీవలే మొగుళ్ళపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలను స్వీకరించిన బి అశోక్ ను తన చాంబర్ లో కొండా యువసేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గజవెల్లి అర్జున్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి..శాలువాతో ఘనంగా సత్కరించి..శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో క్రైమ్ రేట్ పెరగకుండా ఉండేందుకు ప్రజల సహకారంతోపాటు..కొండా యువసేన నాయకుల సహకారం తమకు ఉంటుందని ఆయన తెలిపారు.

## 10 మంది పేకాటరాయుళ్ల అరెస్టు 14.48 లక్షల రూపాయలు స్వాధీనం




**చెన్నూర్, నేటిధాత్రి:**
చెన్నూరు పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేసిన పోలీసులు పది మందిని అరెస్టు చేయగా 14.48 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. టాస్క్ ఫోర్స్ సీఐ సంజయ్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఉపేందర్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అస్నాద్ గ్రామ శివారు మామిడి తోటలో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న పది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 10 సెల్ ఫోన్లు, రూ. 14.48 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో ధరణి బాపు, అన్నాల తిరుపతి, బడికల లచ్చయ్య, కంచరపు వెంకటేశ్వరరావు, భూ బత్తుల శంకర్, గాండ్ల సంతోష్, పెండాల రాజేందర్, భీమనపల్లి శ్రీనివాస్, దాడి నగేష్ తదితరులను అరెస్టు చేశారు. కొంతమంది కలిసి ఒక టీమ్ గా ఏర్పడి పెద్దపల్లి, మంచిర్యాల, వరంగల్, కరీంనగర్, ఆసిఫాబాద్, ప్రాంతాల నుండి పేకాట ఆడే కొంత మంది ఆటగాళ్లను తీసుకువస్తున్నారు. అటవీ ప్రాంతాలలో రోజుకు ఒక ఏరియాలో పేకాట స్థావరాలు ఏర్పాటుచేసి, వచ్చిన ఆటగాళ్ల నుండి కొంత మొత్తంలో వసూలు చేస్తూ పేకాట స్థావరం నిర్వహిస్తున్నారు.ఇందులో నలుగురు లేదా ఐదుగురు కలిసి ఒక కంపెనీగా ఏర్పడి కంపెనీ పెట్టుబడిగా సుమారు 5 లక్షల వరకు పెడుతున్నారు. వచ్చిన ప్లేయర్ల నుండి కొంత మేర కమిషన్ కింద వసూలు చేస్తూ,సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువగా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఈ పేకాట నిర్వహిస్తున్నారు. వీళ్ళు ఆడే ప్రదేశానికి చుట్టుపక్కల రహస్యంగా కొంతమంది వ్యక్తులను సెంట్రీలుగా ఏర్పాటు చేసుకుని, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని పోలీసులు గాని వస్తే త్వరగా సమాచారం అందించే ఏర్పాటు చేసుకుంటున్నారు

## పేద విద్యార్థికి సహాయం అందించిన అక్షిత ఫౌండేషన్



**హైదరాబాద్, నేటిధాత్రి:**
మంగళవారం రోజున హైదరాబాద్, కూకట్ పల్లి లోని వివేకానంద నగర్ లోనీ ఒక ప్రైవేట్ స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్న అనీష్ అనే విద్యార్థి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని మా దృష్టికి రావడంతో అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనీష్ కు 6 వ తరగతి పుస్తకాల కోసం 4000 వేల రూపాయలు అందజేయటం జరిగిందని, ఇకముందు కూడా మాకు తోచినంత సహాయం చేయడానికి ఎప్పుడు కూడా అక్షిత ఫౌండేషన్ ముందుంటుందని చైర్మన్ సన్నీ కుమార్ రాపాక తెలిపారు.

## క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది!!!

▶▶క్రికెట్ టోర్నీని,టాస్ వేసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలోని నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నీని బుధవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. ధర్మపురి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీలో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,క్రికెట్ నిర్వహణలో ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



## కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని మంగళవారం రోజున ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ విద్యార్థినులతో ముచ్చటిస్తూ పాఠశాల లోని మంచినీటి సౌకర్యం గురించి భోజనాల సౌకర్యం గురించి మరుగుదొడ్ల సౌకర్యం గురించి మిగతా అన్ని సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యార్థినులు ఏ విధంగా సన్నద్ధం అవ్వాలి,స్టడీ అవర్స్ ని ఎలా ఉపయోగించుకోవాలి, పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు సమయా న్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే అంశంపై పలు ముఖ్య సూచనలు చేశారు. ఉజ్వల భవిష్యత్తుకు ముఖ్యమైన పునాది ఈ ప్రాథమిక దశలోని విద్యేనని ఇప్పుడు శ్రద్ధతో చదువుకొని మంచి మార్కులతో పరీక్షలు పాస్ అయితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని కనుక పూర్తి ఏకాగ్రతతో,శ్రద్ధతో ఉపాధ్యాయులు సూచించిన విధంగా కష్టపడి చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
21-03-2024 గురువారం



# ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**నేటిదాత్రి, కమలాపూర్:** (హనుమకొండ) మండలంలోని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు కమలాపూర్ సిఐ హరికృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్, డ్రైవర్ కు సంబంధించిన లైసెన్సు తో పాటు వాహనాలు సరైన ఫిట్నెస్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలకువిరుద్ధంగా ప్రయాణిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ హరికృష్ణ పోలీస్ సిబ్బంది తో పాటు 50 మంది ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, పాల్గొన్నారు.




# వరంగల్ బల్దియా అధికారుల వింత పోకడ?

▶▶ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్న నోటీసులు జారీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు

**నేటిధాత్రి, వరంగల్**

వరంగల్ నగర పాలక సంస్థ పరిధి, 12వ డివిజన్ వివేకానంద కాలనీలో, 2022వ సంవత్సరంన ఇంటి నిర్మాణం కోసం బల్దియా నుండి అనుమతి పొందిన కత్తెరశాల భరత్ అనే వ్యక్తి ఇంటిని బల్దియా అధికారులు కూలుస్తం అంటూ నోటీసులు ఇవ్వటం సమంజసం కాదని బాధితుడు తండ్రి కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చేది బల్దియా వాళ్ళే, 2యేండ్ల తరువాత వచ్చి అక్రమ కట్టడాలు అంటూ కూల్చడానికి వచ్చేది వాల్లే అని అన్నారు. తాను 2022లో టిబిపాస్ ద్వారా “జి ప్లస్ వన్” ఇంటి నిర్మాణం కోసం అనుమతులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి తెచ్చుకున్నాను అని అన్నారు. 2024మార్చిలో అక్రమ నిర్మాణం అంటూ నోటీసులు ఎలా జారీ చేస్తారు అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ప్రశ్నించారు. న్యాయపరంగా అన్ని అనుమతులు ఉన్న నాకు, ఇది రోడ్డు అని, ఎలాంటి ఆధారాలు లేకుండా నిర్మాణాన్ని కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు న్యాయం అని అన్నారు. వరంగల్ వివేకానందకాలనీ 100ఫీట్ల రోడ్డులో, రెండు యేండ్ల కిందట తాను ఇంటి నంబర్, బిల్డింగ్ పెర్మిషన్ తీసుకొని ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నట్లు చెప్పారు. 10రోజుల క్రితం బల్దియా అధికారులు, 15రోజుల గడువు ఇస్తూ నోటీసులు పంపారని, దానికి తాను, తన న్యాయవాది ద్వారా అప్పియల్ చేసుకున్నానని, ఇంకా మూడు రోజుల గడువు ఉన్నా కూడా కావాలని ఓ అధికారి ఈరోజు ఉదయం కూల్చి వేయాలని ప్రయత్నిస్తున్నట్లు బాధితుడు మీడియాతో తెలిపారు. ఇరు వైపుల జాగ పత్రాలు చూసి తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు









# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**శాయంపేట, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన శ్రీవేద పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. దీనివలన విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని వివరించే అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు విజయ్ అన్నారు. జిల్లా విద్యాధికారిగా ఐలి సాయి అమృత్, మండల విద్యాధికారులుగా కొండ అక్షయ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడుగా చందా హర్షిత్ కుమార్ ,పిఈటిగా కోకిల రిషితేజ్, ఉపాధ్యాయులుగా సిరి చందన, అక్షయ, ఆద్య, త్రినయని, అవంతిక, అయాన్, మేఘన, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తి రెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు పల్లి గ్రామ సమస్యల సాధనకు కట్టుబడి ఉన్నాం

♦ హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్...



**నేటిదాత్రి కమలాపూర్, నేటిధాత్రి:** కమలాపూర్ (హనుమకొండ) కమలాపూర్ మండలంలోని దేశరాజు పల్లి పరిధిలోగల గుంటూరుపల్లి,పిట్టలపల్లి పల్లెల మౌలిక సమస్యల సాధనకు తాము కట్టుబడి ఉన్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం గుంటూరు పల్లి గ్రామంలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరయ్యారు.గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి భూలక్ష్మి,మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు.విగ్రహాల కొనుగోలు నిమిత్తం రూ.ఇరవై ఐదు వేల విరాళం అందచేశారు.గ్రామాల్లో ప్రధాన సమస్యలు తారు రోడ్డు, బస్,రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా, ప్రస్తుతం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల అనంతరం సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరుపల్లికి చెందిన శ్రీను,అరవింద్, సుబ్బారావు, సుధాకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తౌ టం రవీందర్,దేషిని ఐలయ్య,వంశీ,మిట్టపల్లి సుభాష్, సముద్రాల కృష్ణ, రమేష్, రాజు, ఇస్తారి, రంజిత్, రంజాన్, శ్రీను, సారయ్య, భార్గవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# హామీల అమలుకు ప్రజా పోరాటాలే పరిష్కారం

♦ పేదల కాలనీల అభివృద్ధికీ ప్రత్యేక నిధులు కేటాయించాలి.

♦ ఎంసిపిఐ(యు) నగర కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ జిల్లా నర్సంపేట, నేటిధాత్రి :** ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలక పార్టీల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.బుదవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర కమిటీ సమావేశం నలివెల రవి అధ్యక్షతన అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం దక్కించుకోవడానికి అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కాక ఆచరణలో విస్మరిస్తున్నారని ఈ క్రమంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రతి పేదవాడి అకౌంట్ లో రూ.15 లక్షలు వేస్తామని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు, కార్మిక హక్కులు రక్షణతో పాటు అనేక హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకపోగా ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మతం పేరుతో మూఢత్వం నింపి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని ఆరోపించారు. మళ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు గతంలో అమలు చేయని హామీల గురించి ప్రస్తావించకుండా తప్పుడు పద్ధతిలో ప్రయత్నిస్తున్నారని వీటిని ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ఏ పార్టీనైనా గద్దె దించాల్సిందేనని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడి ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలిచి ఎంసిపిఐ(యు), బిఎల్ఎఫ్ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.చారిత్రాత్మకమైన వరంగల్ పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని స్లమ్ ఏరియాల్లో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని పేదల నివసించే కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలని కోరారు.ఎంసిపిఐ(యు) వరంగల్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ మాట్లాడుతూ వరంగల్ చరిత్రను నిలబడేలా ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే అధునాతనమైన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్ట్, పరిశ్రమల ఏర్పాటు ఉపాధి కల్పన, పూర్తి స్థాయిలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని లేకపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్, ఐతం నగేష్, అప్పనపురి నరసయ్య, ఎగ్గని మల్లికార్జున్, నగర నాయకులు రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థినులు రైతులకు పంటలపై అవగాహన సదస్సు


**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం యందు రైతులకు పంటల పై పీచికారి ఎలా చేయాలో ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినిలు అవగాహన కల్పిస్తూ,మాట్లాడుతూ మందు ద్రావణం తయారు చేయడానికి శుభ్రమైన నీటిని మాత్రమే వాడాలి స్ప్రేయర్ లోని ఫిల్టర్లను, నాజీలను, పైపులను తరచుగా శుభ్రపరుచుకోవాలని గ్రామీణ ప్రాంతంలో నిరక్ష్యరాశ్యులైన రైతాంగం,రైతు కూలీలకు పంటలకు పురుగు మందుల పిచికారీ సమయంలో సరైన అవగాహన లేకపోవటంతో జాగ్రత్తలపై ఏమాత్రం శ్రద్ధ పెట్టటంలేదు.పురుగు మందుల పిచికారీ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్ల కొన్ని సందర్భాల్లో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని పంటపొలాల్లో పురుగు మందులు పిచికారీ సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించటం మంచిదని పురుగుమందు పిచికారీలో సూచనలుబీ పురుగు మందు పిచికారి చేసే సమయంలో రక్షణగా దుస్తులు,చేతికి గ్లౌజులు, ముక్కుకి,కళ్ళకు,రక్షణగా కవచాలు ధరించాలని సస్యరక్షణ మందులు మానవ శరీరం యొక్క వివిధ భాగాల నుండి లోపలికి ప్రవేశిస్తాయి కాబట్టి రక్షణ దుస్తులు తప్పనిసరిగా వాడాలని వదులుగా ఉన్న దుస్తులను ధరించాలి బిగుతుగా ఉండే దుస్తులను ధరించరాదని పిచికారీ చేసిన వెంటనే సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి ధరించిన దుస్తులను, కవచాలను,ఉతికి ఆరబెట్టుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు,గాలి వేగంగా వీస్తున్నప్పుడు,మంచు కలిగిన వాతావరణం ఉన్నప్పుడు,వర్షం కురిసే ముందు ఎలాంటి మందులు పంటలపై పిచికారి చేయరాదు. వాతావరణ పరిస్థితులను గమనించి మందు పిచికారి చేసిన తర్వాత కనీసం నాలుగు గంటల వరకు వర్షం కురవదు అని నిర్ధారణకు వస్తే మందు పిచికారి చేసుకోవాలని మందులు పిచికారి చేసే సమయంలో నీరు త్రాగడం, ఏవైనా ఆహారాలు తినడం,గుట్కాలు నమలడం,పాన్ పరాకులు నమలడం,పొగ త్రాగడం,చేతి వేళ్లతో కళ్ళను నలపడం,చేయరాదు.అలాగే పిల్లలతో పురుగుమందుల పిచికారి చేయించకూడదని సస్యరక్షణ మందులు పిచికారి చేసిన పొలములో గాని పొలం చుట్టూ ఉన్న గట్ల పైగాని పశువులను మేపటం చేయకూడదని ఆహార పంటలపై,కూరగాయ పంటలపై,పశుగ్రాస పంటలపై,సస్యరక్షణ మందులు పిచికారి చేసినప్పుడు 8 నుండి10 రోజుల వరకు వేచిఉండి తర్వాత పంటలు కోయడం గాని కూరగాయలు కోయడం, పశుగ్రాసం కోయటం చేపట్టాలని పురుగుమందు వాడేసిన కాళీ డబ్బాలను పొలములో చిందరవందరగా వదిలేయకుండా గుంత తీసి పూడ్చి వేయాలి ప్లాస్టిక్ డబ్బాలను కాల్చివేయాలని రైతులకు ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినీలు శ్రీలత,శరణ్య,భవాని, గాయత్రి,సింధూరావు,జోష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితులు పాల్గొన్నారు.



# స్తంభంపల్లిలో ఎండోమెంట్ భూముల కబ్జా?





**నేటిధాత్రి, వరంగల్**

గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 17వ డివిజన్, ఖిలా వరంగల్ మండలం స్తంభంపల్లిలో దేవాలయ భూమి కబ్జా అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన. వివరాల్లోకి వెళితే ఖిలా వరంగల్ మండలం స్తంభంపల్లిలో దేవాలయ భూమి కబ్జా అయినట్లు బుధవారం నాడు స్థానిక గ్రామ ప్రజలు కొందరు మీడియాతో మాట్లాడారు. స్థానిక ప్రజల సమక్షంలో ఎండోమెంట్ అధికారులు సర్వే నిర్వహించారు. స్తంభంపల్లి మాజీ సర్పంచ్ ఎండోమెంట్ జాగాలో ఉన్న 5అడుగుల ఆంజనేయ విగ్రహాన్ని తీసేసి, కాళేశ్వరంలో పడేసారని గ్రామస్థులు అన్నారు. పరకాల తాజా మాజీ ఎమ్మెల్యే చల్లా అండదండ చూసుకొని ఎండోమెంట్ భూమి కబ్జా చేసినట్లు గ్రామస్థులు ఆరోపణ చేశారు. ఈ విషయంలో తిరగబడ్డ కొందరు గ్రామస్థులు, ఆర్టీఐ కింద ఎండోమెంట్ భూమి వివరాలు సేకరణ చేశారని తెలిపారు. మా గ్రామంలో ఎదురు మాట్లాడిన వాళ్ళను పోలీసులతో బెదిరింపులు, బైండోవర్లు చేపించినట్లు గ్రామస్థుల ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ సర్పంచ్ 20యేండ్ల కింద ఊర్లో ఉన్న విగ్రహాన్ని చడిచప్పుడు కాకుండా తీసి, కాళేశ్వరంలో పడేసి, ఊరి ప్రజల మెప్పు కోసం విరాళాలు సేకరించి, ఊరి బయట కొత్త గుడి కట్టినట్లు తెలిపారు. గ్రామస్థుల పిర్యాదుకు స్పందించిన ఎండోమెంట్ అధికారులు, బుదవారం సర్వే నిర్వహించి ఎండోమెంట్ భూమి ఉన్న మాట వాస్తవం అని తేల్చారు. మరోసారి సర్వే నిర్వహించి పూర్తి వివరాలు ఉన్నతాదికారులకు అందచేసి తదుపరి చర్యలు తీసుకుంటాం అని సర్వేయర్ వివరణ ఇచ్చారు. మాజీ సర్పంచ్ కబ్జాల పైన విచారణ జరిపి ఎండోమెంట్ భూమిని కాపాడాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరికి వినతి పత్రం ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఖిలా వరంగల్ తహశీల్దార్ కి గ్రామస్థుల విన్నపం ఎండోమెంట్ భూమి పైన, మాజీ సర్పంచ్ కబ్జాలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాట్సప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**హసన్ పర్తి, నేటిధాత్రీ:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం హసన్ పర్తి సి ఐ జె. సురేశ్ ఒక సందర్భం లో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల నియమావలీ అమలులో ఉన్నందున ప్రజలందరూ ముఖ్యంగా సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో ఇతరులకు రెచ్చగొట్టే విధంగా ఇబ్బంది పడే విధంగా తప్పుడు పోస్టులు పెడితే పెట్టిన వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున ప్రజలందరూ వాట్సప్ గ్రూపులో పోస్టులు చేసేటప్పుడు పార్టీకే గాని ఏ వ్యక్తికైనా గాని ఏ వర్గానికైనా ఇబ్బంది పెట్టేలా ఉండకూడదని తెలియజేస్తూ ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో మద్యాన్ని సేవించకూడదని దీనికి స్పెషల్ టీంలు కూడా ఏర్పాటు చేస్తున్నాము. కావున ప్రజలందరూ పోలీస్ వారికి సహకరిస్తూ సమాజంలో శాంతి భద్రతలను పాటిస్తూ శాంతియుతంగా ఉండాలని సూచించారు.



# వరంగల్ ఎంపీ టికెట్ దొమ్మటి సాంబయ్యకే కేటాయించాలి

▶▶ పరకాల కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు ఒంటేరు రాజమౌళి

**పరకాల, నేటిధాత్రి:** వరంగల్ పార్లమెంటు ఎస్సీ రిజర్వేషన్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకుడు దొమ్మటి సాంబయ్యకే టికెట్ కేటాయిం చాలని అడ్వొకేట్ జాక్ చైర్మన్ ఒంటేరు రాజమౌళి అన్నారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా గెలుపుకోసం తాను కదులుతూ కదిలిస్తూ జనం కోసం తపించే తత్వం దొమ్మటి సాంబయ్య దని అన్నారు.పోలీస్ ఉన్నతాధికారిగా పని చేసిన ఆయన జనానికి సేవ చేయాలనే సదుద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చారని గెలుపు ఓటమిలను లెక్కచేయని అసలైన ప్రజా నాయకుడు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఉన్నడని పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి గతంలో బిఆర్ఎస్ పార్టీ నిత్యం కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతి సందర్భంలో ఇబ్బందులు పెడుతుంటే నేనున్నానంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చి వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటున్నాడని ఉద్యోగమును వదిలి ప్రజా సేవ చేసేందుకు వచ్చి ఎంతో కాలంగా జిల్లాలో పలు మండలాల స్థాయిలో పరిచయస్తుడిగా ఉంటూ అందరి మన్ననలు పొందు తున్నారని ఉమ్మడి జిల్లాలో అందరికీ సుపరిచి తులైన అందరి మన్ననలు పొందిన దళిత నేత సాంబయ్యకు ఎంపీ టికెట్ అవకాశమిస్తే ప్రజలే గెలుపు పగ్గాలను అందిస్తారని రాజమౌళి అన్నారు.



# జీరో కరెంట్ బిల్లు కళ్ళల్లో ఆనందం, శభాష్ మంత్రి






- ▸▸ఉచిత కరెంటు పథకం ప్రజల్లో విద్యుత్ వినియోగం లో నియంత్రణ దారి తీసింది.
- ▸▸200 యూనిట్ల విద్యుత్ ఉచితం అనే పథకం సామాన్య కుటుంబానికి ఎనలేని ఆసరా,మండలంలో 50 శాతం వినియోగదారులకు జీరో బిల్.
- ▸▸సబ్సిడీ గ్యాస్, గృహ లక్ష్మి, రేషన్ కార్డ్, ఉచిత ప్రయాణం తో ప్రజలు సంతృప్తి, మిగతా పథకాల జాప్యంతో కాస్త నిరాశ.
- ▸▸పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలుతో 6 గ్యారంటీ పథకాలకు బ్రేక్, దరఖాస్తుదారులకు ఇబ్బందులు. ఇక కొత్తవారికి పథకాలు మూడు నెలల వరకు లేనట్టే.

**మహాదేవపూర్, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలకు అమలు చేసే కార్యక్రమాన్ని డిసెంబర్ 9 నుండి ప్రారంభించడం జరిగింది. మొట్టమొదట రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకంలో ప్రాణాలకు సంబంధించి మహిళల ప్రయాణం విషయంపై ప్రతిపక్షాలు ఇతర వాహనదారులకు సంబంధించి ఇబ్బందులు ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా నూతన ఆర్టీసీ బస్సులను అదనంగా ఏర్పాటు చేస్తూ మహిళలకు ఉచిత ప్రయాణం తో పాటు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా పలు జాగ్రత్త చర్యలను చేపడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని కొనసాగించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ 6 గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం లోని సబ్సిడీ సిలిండర్ తో పాటు మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి పథకంలోని రెండు వంద యూనిట్లకు సంబంధించి ఉచిత కరెంట్ పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. అలాగే రైతు భరోసా కు సంబంధించి పాత పద్ధతిని ప్రస్తుతం దశలవారీగా రైతులకు రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం అందించడం జరిగింది. మిగతా 6 గ్యారంటీలకు సంబంధించి మహాలక్ష్మి పథకంలోని మహిళలకు 2500 ఆర్థిక సహాయం, ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం ఐదు లక్షల రూపాయలు మరియు ఇంటి స్థలం, రైతు భరోసా లోని వ్యవసాయ కూలీల 12 వేల రూపాయలు వరి పంట బోనస్ అలాగే యువ వికాసం పథకంలోని ఐదు లక్షల రూపాయల విద్య భరోసా కార్డు తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు పథకాలు ఇంకా అమలు దోచుకోలేదు. ఇప్పటికీ అమలవుతున్న పథకాలకు సంబంధించి రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై సంతోషాన్ని వ్యక్తం చేయక తప్పడం లేదు.

## జీరో కరెంట్ బిల్లు, కళ్ళల్లో ఆనందం, శభాష్ మంత్రి.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో పడిన ప్రభుత్వం ఒకదాని తర్వాత మరొక పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా కార్యక్రమాలను ముమ్మరంగా సాగిస్తూ రాష్ట్ర ప్రజల మనసులను దోచుకుంటుందని అనక తప్పడం లేదు. ప్రభుత్వం కొలువుదీరిన వారం రోజులకే మహాలక్ష్మి పథకం లోని ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభించింది. ఆ పథకానికి రాష్ట్రంలోని 90% మహిళలు ఉపయోగించుకోవడం ప్రజలు ప్రభుత్వం అందించిన ఉచిత ప్రయాణ పథకాన్ని ఎంతో సంతోషంగా ఆహ్వానించి మహిళలు ఆ పథకాన్ని వినియోగించుకోవడంలో నిమగ్నం కావడం కూడా జరిగింది. గృహ జ్యోతి పథకానికి సంబంధించి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విజయాన్ని సాధించిందని చెప్పవచ్చు. ఉమ్మడి మండలంలో సుమారు 7 వేల గృహ వినియోగదారులు గృహ జ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకోగా మార్చ్ నెలలో సుమారు నాలుగు వేల పైచిలుకు కుటుంబాలకు జీరో కరెంట్ బిల్ రావడం ఫిదా మధ్య తరగతి కుటుంబాల్లో ఆనందానికి హద్దు లేకుండా పోయింది. సుమారు 50 యూనిట్ల నుండి 200 యూనిట్ల వరకు గతంలో బిల్లు చెల్లించాలంటే 600 నుండి 1200 రూపాయల వరకు డబ్బులు చెల్లించాల్సి ఉండేది అనేక కుటుంబాలకు విద్యుత్ కరెంటు బిల్లు ఒక ప్రధాన సమస్యగా ఉన్న తర్వాత తరుణంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉచిత కరెంటు అందించడం పేద ప్రజలకు ఒక వరంగా అని కూడా చెప్పవచ్చు, తాజాగా ఈనెల విద్యుత్ కరెంట్ బిల్లు 0 బిల్ అని రావడంతో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల తో పాటు మైనార్టీ వర్గాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తమ మనసులను గెలుచుకున్నారని అంటున్నారు ప్రజలు. ఇక కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల విషయానికొస్తే మేనిఫెస్టో రూపకర్త మంథని నియోజకవర్గం ఎం ఎల్ ఏ ప్రస్తుత మంత్రి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాష్ట్ర ప్రజలకు ప్రధాన సమస్య విద్యుత్ వినియోగం అనే విషయానికి ప్రధాన అంశంగా తీసుకొని నేడు ఉచిత కరెంట్ ప్రభుత్వం అందించడం జరుగుతుంది అంటే అది మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు రాష్ట్ర ప్రజలు అలాగే మంథని నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఉన్న పట్టుదలే నేడు తమకు ఉచిత విద్యుత్ అందుతుందని ఉమ్మడి మండల ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకు శభాష్ అని అంటున్నారు.

## ఉచిత కరెంటు పథకం ప్రజల్లో విద్యుత్ వినియోగం లో నియంత్రణ దారి తీసింది.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు విద్యుత్ వినియోగిస్తున్న క్రమంలో ఇంత నియంత్రణను పాటించినప్పటికీ కూడా విద్యుత్ బిల్లు కట్టే సమయానికి అనేక కుటుంబాల్లో ఎనలేని ఇబ్బందులు ఉండేవి, నియంత్రణ పాటించినప్పటికీ కూడా ప్రతినెల 75 నుండి 160 యూనిట్లు సామాన్య మధ్యతరగతి కుటుంబానికి విద్యుత్ ఉపయోగించుకునే పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో 160 యూనిట్ల బిల్లు సుమారు 800 నుండి 1200 రూపాయల వరకు విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. ఆ సందర్భంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు విద్యుత్ వినియోగ విషయంలో యూనిట్ల మార్పిడి వలన ఎంత వినియోగించుకున్న నియంత్రణ పాటించి వినియోగం చేపట్టినప్పటికీ కూడా విద్యుత్ శాఖకు కట్టే బిల్లులో మాత్రం కేవలం 100 నుండి 150 రూపాయల మార్పు మాత్రమే కనిపించే పరిస్థితి. కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించడం ఒక వరంగా భావిస్తున్నారు ఉమ్మడి మండల ప్రజలు. గతంలో విద్యుత్ వినియోగంలో ఎంత నియంత్రణ పాటించి నప్పటికీ కూడా ఫలితం లేకపోవడం ఈరోజు విద్యుత్ వినియోగంలో నియంత్రణ పాటించడం వలన పూర్తిగా ఉచిత విద్యుత్ వినియోగం చేసుకోవడానికి దారి తీయడంతో ప్రజలు విద్యుత్ వాడకంలో స్వతగా కొంత మార్పులను చేసుకోవడం జరిగింది వాటిలో ఎల్ఈడి లిజర్ లాంప్ లాంటి బల్బులను వినియోగంలోకి తీసుకువస్తూ ప్రతి కుటుంబం 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించుకునే ప్రయత్నంలో ఉన్నారు.

## 200 యూనిట్ల విద్యుత్ ఉచితం అనే పథకం సామాన్య కుటుంబానికి ఎనలేని ఆసరా,మండలంలో 50 శాతం వినియోగదారులకు జీరో బిల్.

గృహ జ్యోతి పథకం నుండి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ వినియోగం 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉపయోగించిన ప్రతి కుటుంబానికి ఉచితంగా జీరో బిల్ అందించే ఈ పథకం సామాన్య కుటుంబానికి చెప్పుకోలేనంత ఆసరాగా నిలిచింది. కరెంటు బిల్లు అంటేనే భయంతో ఉలిక్కిపోయే ఆ పేద కుటుంబాలకు ఉచిత బిల్లు ఈరోజు ఒక వరం మారిందని ప్రత్యక్షంగా అనేక కుటుంబాలు తమ గ్రామాల్లో చుట్టుపక్కల వారితో కలిసి ఉచిత విద్యుత్ జీరో బిల్ రావడం పై ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ చర్చించుకుంటున్నారు. ఇక మహాదేవపూర్ మండల జీరో బిల్ విషయానికొస్తే గతంలో మహదేవ్పూర్ మండలం నుండి 7000 గృహ వినియోగదారులకు సంబంధించి సుమారు మార్చ్ ఏప్రిల్ మీ నెలలో విద్యుత్ శాఖకు 45 నుండి 55 లక్షల భూపాల బిల్లులను వినియోగదారులు కట్టడం జరుగుతుంది. బరువుల మండలం వ్యవసాయ కుటుంబాలకు సంబంధించిన అనేక గ్రామాల ప్రజలు కేవలం ఒక నెల 55 లక్షల రూపాయల వరకు కరెంటు బిల్లు రూపంలో విద్యుత్ శాఖకు అందించడం అలాంటి విషయాన్ని ఆలోచిస్తే ఆ కుటుంబాల పరిస్థితి ఇంత పెద్ద మొత్తంలో డబ్బులను ఎలా అందించడం సాధ్యమైందో ఊహించలేని పరిస్థితి. కానీ ఈరోజు సుమారు 4000 కుటుంబాల కు ఇప్పటికే మార్చ్ నెల బిల్లు లేకుండా జీరో బిల్ అందించడం జరగడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి శ్రీధర్ బాబుకు మండల ప్రజలు జై కొట్టడం జరుగుతుంది అనడంలో సందేహం లేదు.

## సబ్సిడీ గ్యాస్, గృహ లక్ష్మి, రేషన్ కార్డ్, ఉచిత ప్రయాణం తో ప్రజలు సంతృప్తి, మిగతా పథకాల జాప్యంతో కాస్త నిరాశ.

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు సంబంధించి ఇప్పటికే గృహజ్యోతి పథకంలోని ఉచిత కరెంటు అలాగే మహాలక్ష్మి పథకం నుండి ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకాలను అమలు చేస్తున్న క్రమంలో, మిగతా 6 గ్యారంటీలోని గ్యాస్ సబ్సిడీ రేషన్ కార్డ్ మహిళలకు 2500 రూపాయల పెన్షన్ తోపాటు 6 గ్యారంటీలో పొందుపరిచిన విద్యార్థులకు 5 లక్షల గ్యారంటీ కార్డు ఇంటర్నేషనల్ పాఠశాలలు రైతు కూలీలకు 500 లాంటి పథకాలకు ప్రభుత్వం అమలుపరచడంలో ఆర్థిక వ్యవస్థ లేదా ఇతర కారణాల వల్ల జాప్యం చేయడం వలన ప్రజల్లో కాస్త నిరాశ ఇంకా మిగిలి ఉంది, ప్రధానంగా ప్రస్తుతం అమలవుతున్న 200 ఉచిత యూనిట్లకు సంబంధించి మహదేవ్పూర్ ఉమ్మడి మండలంలో మరో 50% లబ్ధిదారులు పలు సాంకేతిక కారణాల వల్ల వారు ఉచిత విద్యుత్ పథకంలో అనర్హులుగా కావడం వారికి మార్చి నెల జీరో వీలుకు బదులు వారు వినియోగించుకున్న యూనిట్ల ప్రకారం వారికి బిల్లు రావడం, అలాగే ఇతర గ్యాస్ సబ్సిడీ లాంటి పథకాలకు ప్రత్యేకంగా అనేక కుటుంబాలకు సంవత్సరాల తరబడి రేషన్ కార్డు లేకపోవడంతో సబ్సిడీ పథకం తో పాటు ఇతర పథకాలకు దరఖాస్తు చేసుకునే క్రమంలో కూడా వారు అనరుగా ఉండడం కొత్త రేషన్ కార్డు మంజూరుకు విషయంలో ప్రభుత్వం కాస్త జాప్యం చేయడంతో ప్రజల్లో ఇంకా ప్రభుత్వంపై అసంతృప్తి వ్యవహరించక తప్పడం లేదు మండల ప్రజలు. పథకాలు పొందిన ప్రజలు సంతృప్తి చెందినప్పటికీ కూడా ప్రధాన అంశాలకు రేషన్ కార్డ్ మంజూరు విషయంలో గత పది సంవత్సరాల నుండి అనేక కుటుంబాలు రేషన్ కార్డు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితులు ఒకవైపు అయితే మరోవైపు పెన్షన్ల వ్యవహారానికి సంబంధించి వితంతువులు వృద్ధులు వికలాంగులు కొత్త పెన్షన్ వ్యవస్థ ప్రభుత్వం త్వరలో అమలులోకి తీసుకువస్తే బాగుండేదని ఆవేదన చెందక తప్పడం లేదు.

## పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలుతో 6 గ్యారంటీ పథకాలకు బ్రేక్, దరఖాస్తుదారులకు ఇబ్బందులు. ఇక కొత్తవారికి పథకాలు రెండు నెలల వరకు లేనట్టే.

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి మూడు నెలల కాలం పూర్తవుతున్న క్రమంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి పథకాలు అందించే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రజా పాలన దరఖాస్తు సెంటర్లను ఏర్పాటు చేసి పథకాలకు అర్హులైనప్పటికీ కూడా సాంకేతిక కారణాలు ఇతర పత్రాలు నిబంధనలకు సంబంధించి అందించని వారికి పథకం అందకపోవడం లాంటి సమస్యలను పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలు గత కొన్ని రోజులుగా ప్రజలతో కిక్కిరిసిలాడి దరఖాస్తులను అందించడం జరిగింది. అయినప్పటికీ అనేకమంది ఉచిత విద్యుత్ గ్యాస్ సబ్సిడీ తోపాటు ఇతర ప్రభుత్వం ప్రారంభించిన పథకాలకు సంబంధించి నమోదు పత్రాలను అందించే క్రమంలోనే పార్లమెంట్ ఎన్నికల నగర మోగడంతో ప్రజా పాలన కేంద్రాలను మూసి వేయడం జరిగింది. మరో రెండేళ్ల వరకు లబ్ధిదారులకు పథకాల దరఖాస్తు సమర్పణ లాంటి వాటిని మూసి వేయడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యమో పేద ప్రజలకు అవగాహన లేక సుమారు మూడు నెలల నుండి గ్రామపంచాయతీలో అందించిన ప్రజా పాలన దరఖాస్తు ఫారాల్లో పర్యవేక్షణ కరువై కాగితాల సమర్పణ వివరాలను ప్రజలకు చేరువయ్యేలా అధికారులు అందించకపోవడం అని స్పష్టం కాక తప్పడం లేదు ఎందుకంటే ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలు పూర్తి అవుతున్న క్రమంలో కూడా గ్రామ గ్రామాన వేలల్లో ప్రజలు దరఖాస్తులను అందించడం జరిగింది కానీ ప్రజలు అందించిన దరఖాస్తు పరిశీలన అధికార యంత్రాంగం అప్పటికప్పుడే దరఖాస్తుదారునికి వివరాలు చెప్పి సముచిత పత్రాలను తీసుకొని ఉంటే సుమారు ఉమ్మడి మండలంలో 85% ప్రజలు పథకాలను లబ్ధి పొందే వారిని కానీ నేటికీ ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించడం ఒకవైపు అధికార యంత్రాంగం నిర్లక్ష్యం మే అనడానికి సందేహం లేదు. అనేకమంది ప్రజలు తమ దరఖాస్తు ఫారాలను పట్టుకొని ప్రజా పాలన దరఖాస్తు సెంటర్ కు వస్తున్న క్రమంలో పార్లమెంట్ ఎన్నికల నగరము కొత్త పథకాల దరఖాస్తుల స్వీకరణ సమాప్ చేయడం అర్హులుగా ఉన్నప్పటికీ కూడా పథకాలను లబ్ధి పొందకుండా ఉన్న ఆ పేద ప్రజలకు మరో రెండు నెలలు వేచి ఉండక తప్పదు.

# జిల్లాలో జరుగుతున్న సమీక్ష సమావేశాలను విజయవంతం చేయాలి.

➤ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య.

**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలో, గ్రామాల్లో నెలకొన్న దళిత బడుగు బలహీన వర్గాల సమస్యలు తెలుసుకునేందుకు మరియు అంబేద్కర్ యువజన సంఘాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లాలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ నెల 3,9,10 ,17 తేదీలలో కొన్ని జిల్లాలలో సమావేశాలు జరిగాయని ఆయన చెప్పారు. అలాగే 24న సిద్దిపేట మెదక్ సంగారెడ్డి జిల్లాలో 31న కరీంనగర్ పెద్దపల్లి , సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలో ఏప్రిల్ 7న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో ఏప్రిల్ 21న మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జోగులాంబ , గద్వాల , నారాయణ పేట , వనపర్తి, జిల్లాలో ఏప్రిల్ 28న వరంగల్, హన్మకొండ, మహబూబా బాద్ జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం జిల్లాల సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. అయలయ్య తో పాటు ఇతర నాయకులు పాల్గొంటారు అని తెలిపారు. జిల్లాల వారీగా జరుగుతున్న సమీక్ష సమావేశాలను అంబేద్కర్ వాదులు మేధావులు ఉద్యోగులు వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మిట్టపల్లి గ్రామంలో అంగన్వాడి అవగాహన సదస్సు



**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్షం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ జి.సౌజన్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పోషణతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ప్రతి రోజు ఆహారంలో పాలు,పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు,గుడ్లు, మాంసకృత్తుల తో పాటు చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఇలా అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహారం తీసుకున్నప్పుడే గర్భంలోని శిశువు అయినా సరే పాలు తాగే పిల్లలు అయినా సరే మంచి ఆరోగ్యంతో ఉంటారని, తల్లులు తీసుకునే ఆహారం పైన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు వైద్యులు సూచించినటువంటి చిన్నచిన్న వ్యాయామాలు, దినచర్యలో మార్పులు చేసుకొని, క్రమం తప్పకుండా వైద్యశాలలో చూపించుకుంటూ అవసరమైనటువంటి మందులు సక్రమంగా వాడి సుఖ ప్రసవం పొందాలని తెలియజేశారు. ఇలాంటి ఇంకా చాలా విషయాలన్నీ కలిపి పోషణ పక్షం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను కచ్చితంగా ఉపయోగించుకోవాలని, మీ సమస్యలను తెలియజేస్తూ సూచనలు తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ గురించి తెలియజేస్తూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తద్వారా పిల్లలు స్కూలుకు వెళ్లడానికి త్వరగా అలవాటు పడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన మరియు 3 సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ జి.సౌజన్య,మిట్టపల్లి పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, డాక్టర్ కమలాకర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, స్కూల్ టీచర్స్, అంగన్వాడి టీచర్లు సరోజ, నిరోష, లావణ్య మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవం





**భూపాలపల్లి, నేటిధాత్రి**

భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు.. ఈనెల 19 నుండి 27 వరకు సుమారు వారం రోజులు పాటు జరిగే ఈ జాతరకు 5లక్షలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఈవో బిల్లా కంటి శ్రీనివాస్ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి తెలిపారు కొడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం సుమారు 900 సంవత్సరాల క్రితం మందాత అనే మహారాజు కాలంలో ఒక పెద్ద బండ రాయిపై లక్ష్మీ నరసింహ స్వామి వెలిశాడని పురాణాలు చెబుతున్నాయి అని అప్పటి నుండి మానసిక రోగులు దేవాలయ ప్రాంగణం లో నిద్రిస్తే మంచి జరుగుతుందని ప్రజలు నమ్ముతారని కాబట్టి చుట్టూ పక్కల ప్రాంతాలలో పాటు ఇతర జిల్లాల నుండి కూడా మానసిక రోగులు ,శారీరక రుగ్మతలు కలిగిన వారు కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారం రోజుల పాటు దేవాలయ ప్రాంగణం లో నిద్రిస్తరని ప్రతీ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ దశమి నుండి ఫాల్గుణ బహుళ విదియ వరకు వారం రోజుల పాటు శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి అని ఆలయ పూజారి శ్రీనివాస చార్యులు తెలిపారు. ఈ నెల19 నుండి 27 వరకు నిర్వహించే కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పరకాల ,భూపాలపల్లి ఆర్టీసీ డిపోల నుండి ప్రత్యేక బస్సులు జాతర సమయంలో నడుస్తాయని, పారిశుధ్యం, విద్యుత్తు, మంచినీరు లాంటి అన్ని మౌలిక వసతులు జాతర వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేయడం జరిగింది స్వామీ వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగింది ఆలయ ఈ.వో శ్రీనివాస్ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ముల్కనూరీ బిక్షపతి తెలిపారు.


# అంగన్వాడ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**చిట్యాల, నేటిధాత్రి :**

జయశంకర్ జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమానికి జడ్పీ సీఈవో విజయలక్ష్మి , డి డబ్ల్యు ఓ నాగేశ్వరరావు ఎంపీడీవో రామయ్య గారు, ఎమ్మార్వో ఖాజా మొహిద్దీన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద మాట్లాడుతూ పోషణ పక్వాడా ఉద్దేశం తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఈఓ మాట్లాడుతూ మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత వెయ్యి రోజులు అంటే గర్భిణీ దశ 270 రోజులు ఒక సంవత్సరము బాబు 365 రోజులు రెండు సంవత్సరాల 365 రోజులు మొత్తము వెయ్యి రోజుల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ పంచ సూత్రాలుహ్యాండ్ వాష్, శానిటేషన్, డయేరియా, రక్తహీనత వెయ్యి రోజులు యోగ యొక్క ప్రాముఖ్యత కౌమారదశ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం వర్షపు నీటి పరిరక్షణ, ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం రక్తహీనత పెరుగుదల, పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత, స్వదేశీ బొమ్మలను ప్రోత్సహిస్తూ గిరిజన ప్రాంతాల్లో చిరుధాన్యాల ప్రాముఖ్యత బాల్య రంభవిద్య, ( ఈ సి సి ఈ ) ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్నర్ ను ఏర్పాటు చేసి పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు, సాధులు, కొర్రలు, జొన్నలు, కరివేపాకు, చిరుధాన్యాల పైన అవగాహన కల్పించారు. రోజు ఆహారంలో వీటిని తీసుకొనే వలెనని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద గారు, మెడికల్ ఆఫీసర్ నవత, పంచాయతీ సెక్రెటరీ దేవేందర్, ఐసిపిఎస్ రాజ్ కుమార్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, అధిక సంఖ్యలో మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, ఆరుగురు పిల్లలకి అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.


# స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శించుకున్న వయోవృద్ధులుబ



**తంగళ్ళపల్లి నేటిదాత్రి:**

తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో ప్రభుత్వ వయోవృద్ధులు ఆశ్రమం వృద్ధులు సహాయ వెల్ పర్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆశ్రమంవృద్ధులను మరియు ఎల్లారెడ్డిపేట కేర్ సెంటర్ మరియు వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులను గౌరవ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం గారి సహకారంతో కొండగట్టు లోని ఆంజనేయస్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం అందరితో కలిసి వన భోజనాలు చేసినారు ఈ సందర్భంగా వృద్ధులు అందరు సంతోషం వ్యక్తపరిచారు అలాగే ఇంత మంచి కార్యక్రమానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వృద్ధుల ఆశ్రమం కోఆర్డినేటర్ ఎం మమత అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేష్ మరియు స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇలియనాస్ ప్రైమరీలో గెలిచిన డొనాల్డ్ ట్రంప్



ఇలియనాస్ : అమెరికాలోని ఇలియనాస్ రాష్ట్రంలో జరిగిన రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ నామినేషన్ కోసం కావాల్సిన డెలిగేట్స్ సంఖ్యను ట్రంప్ ఇప్పటికే చేరుకున్నారు. అయితే ఇలియనాస్ గెలుపుతో ఆయన రూట్ మరింత క్లియరైంది. ఇలియనాస్‌లో 64 మంది రిపబ్లికన్ డెలిగేట్స్ ఉన్నారు. 2020 ఎన్నికల్లో ఇలియనాస్‌లో ట్రంప్‌పై బైడెన్ 17 పాయింట్ల తేడాతో గెలుపొందారు. 2016 ఇలియనాస్ ఎన్నికల్లో హిల్లరీ క్లింటన్ చేతిలో ట్రంప్ ఓడిపోయారు.

## ఐఫోన్లలో జెమిని ఏఐ..! ఆపిల్-గూగుల్ మధ్య భారీ డీల్..!




**డేస్క్, నేటిధాత్రి:**
దిగ్గజ కంపెనీలైన ఆపిల్, గూగుల్ మధ్య త్వరలో భారీ ఒప్పందం జరుగనున్నది. ఆపిల్ ఐఫోన్లలో గూగుల్‌కు చెందిన జెమిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్స్ అందించేందుకు కంపెనీతో చర్చలు జరుపుతున్నది. ఈ విషయాన్ని బ్లూమ్‌బర్గ్ నివేదిక పేర్కొంది. త్వరలోనే యూజర్లకు జెమిని ఏఐ ఫీచర్ అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఇటీవల ఆపిల్ కంపెనీ.. మైక్రోసాఫ్ట్‌కి చెందిన ఓపెన్ ఏఐ ఫీచర్స్ అందించేందుకు ఓపెన్ ఏఐతో చర్చించింది. నివేదిక ప్రకారం.. ఆపిల్ కంపెనీ ఏఐ మోడల్‌ను ఐఫోన్ ఐఓఎస్ 18లో అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నది. పవర్ జనరేటివ్ ఏఐ ఫీచర్స్‌ను అందించేందుకు భాగస్వాముల కోసం వెతుకుతున్నది. అయితే, ఇప్పటి వరకు ఏ కంపెనీతోనూ ఒప్పందం మాత్రం జరుగలేదు. ఈ ఏడాది జూన్‌లో ఆపిల్ వార్షిక వలర్డ్ వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమం వరకు ఒప్పందాలపై ప్రకటన ఉండకపోవచ్చని తెలుస్తున్నది. వాస్తవానికి జనరేటివ్ ఏఐలో ఆపిల్ గూగుల్, మైక్రోసాఫ్ట్ తదితర కంపెనీల కంటే వెనుకపడిపోయింది. కంపెనీ సీఈవో టిమ్ కుక్ ఇటీవల మాట్లాడుతూ జనరేటివ్ ఏఐపై ఈ ఏడాది ఆఖరులో వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ విభాగంలో కంపెనీ భారీగానే పెట్టుబడులు పెడుతుందన్నారు. ఇదిలా ఉండగా.. దక్షిణ కొరియాకు చెందిన శాంసంగ్ కంపెనీ గెలాక్సీ ఎస్24 సిరీస్ మొబైల్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్స్ అందించేందుకు ఈ ఏడాది జనవరిలో గూగుల్‌తో ఒప్పందం చేసుకున్నది.

## ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాలివే టాప్‌లో ఫిన్లాండ్.. భారత్ స్థానం ఎంతంటే..?



**డేస్క్, నేటిధాత్రి:**
2024లో ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల జాబితాలో ఫిన్లాండ్ మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. యూఎన్ ఆధారిత సంస్థ విడుదల చేసిన రిపోర్ట్‌లో వరుసగా ఏడోసారి ఆ దేశం టాప్ ప్లేస్‌లో నిలిచింది. బుధవారం 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్' సందర్భంగా యూఎన్ ఆధారిత సంస్థ ర్యాంకులను విడుదల చేసింది. జీవితంపట్ల సంతృప్తి, దేశ తలసరి జీడీపీ, సామాజిక మద్దతు, ఆయుర్దాయం, స్వేచ్ఛ, దాతృత్వం వంటి అంశాల ఆధారంగా ప్రపంచంలోనే 143 దేశాలకు ర్యాంకింగ్‌లను నిర్ణయించినట్టు సంస్థ వెల్లడించింది. ఈ రిపోర్ట్‌లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్‌లాండ్ వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. ఇక ఈ జాబితాలో భారత్ ఏకంగా 126వ స్థానంలో నిలివడం గమనార్హం. ఈ జాబితాలో చైనా (60), నేపాల్ (93), పాకిస్థాన్ (108), మయన్మార్ (118) దేశాలు మనకంటే ముందుస్థానాలో నిలిచాయి. 2020లో తాలిబన్ల పాలనలోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్థాన్ ఈ జాబితాలో చిట్టచివరి స్థానం (143)లో నిలిచింది. కోస్టారికా 12వ స్థానంలో, కువైట్ 13వ స్థానంలో నిలిచాయి. ఇక అగ్రరాజ్యం అమెరికా 23వ స్థానం, జర్మనీ 24వ ర్యాంకులో నిలిచాయి. టాప్ 10లో నిలిచిన దేశాలు.. ఫిన్లాండ్ డెన్మార్క్‌జి ఐస్‌లాండ్ స్వీడన్‌జి ఇజ్రాయెల్ నెదర్లాండ్స్ నార్వేజి లక్సెంబర్గ్ ఆస్ట్రేలియా

## కుప్పకూలిన బంగారు గని చిక్కుకుపోయిన 13 మంది కార్మికులు



**రష్యా, నేటిధాత్రి:**
రష్యా లో ప్రమాదం చోటు చేసుకుంది. తూర్పు సైబీరియాలోని అముర్ ప్రాంతంలో గల జైస్కి జిల్లాలోని పయనీర్ మైన్ మంగళవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది ఈ ఘటనలో 13 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. అయితే 15 మంది వరకూ కార్మికులు భూగర్భంలో ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకుపోయినట్లు తెలిపింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, రష్యాలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ కార్యకలాపాల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు ఊరట..!

**డేస్క్, నేటిధాత్రి:**
పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు వేర్వేరు కేసుల్లో మంగళవారం ఊరటనిచ్చింది. 2022 నాటి ప్రభుత్వ వ్యతిరేక 'లాంగ్ మార్చ్' విధ్వంసం ఘటన కేసుల్లో కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. ఇస్లామాబాద్‌లోని లోహి భైర్, సహాలా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో కోర్టు తీర్పునిచ్చింది. ఇమ్రాన్ ఖాన్ తరపున న్యాయవాది నయీ పంజోథా వాదనలు వినిపించారు. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేతపై ఒకే రోజు అనేక కేసులు అక్రమంగా బనాయించారన్నారు. సెక్షన్ 144 కింద నిషేధాజ్ఞలకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని, సమాచారం ఇవ్వలేదన్నారు. ఫిర్యాదుదారుడు పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి అని.. కేసు నమోదు చేసే అధికారం ఆయనకు




లేదని స్పష్టం చేశారు. ఇమ్రాన్‌ఖాన్‌పై దాఖలైన కేసుల్లో ఏ సాక్షి వాంగ్మూలం లేదని స్పష్టం చేశారు. మాజీ ప్రధాని ప్రస్తుతం పంజాబ్ ప్రావిన్స్‌లోని రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఆయన తోషాఖానా, ఇద్దత్ (ఇస్లామేతర వివాహం), ప్రభుత్వ రహస్య పత్రాల లీక్ తదితర కేసుల్లో శిక్ష అనుభవిస్తున్నారు. 2022లో అధికారం కోల్పోయిన అనంతరం మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఇమ్రాన్ ఖాన్ 'లాంగ్ మార్చ్' చేపట్టారు. ఈ సమయంలో ఇమ్రాన్ ఖాన్‌పై దాడి జరిగింది.

## 22తో ముగియనున్న హెచ్-1బీ రిజిస్ట్రేషన్ల గడువు




**వాషింగ్టన్, నేటిధాత్రి:**
భారతీయులు సహా ఎంతోమంది వృత్తి నిపుణులు ఆశగా ఎదురుచూసే అమెరికా హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 22తో ముగియనుంది. విదేశీ నిపుణులను నియమించుకునేందుకు అమెరికా కంపెనీలకు అనుమతించే ఈ వీసాకు విపరీతమైన పోటీ ఉంటుంది. అమెరికాలోని టెక్ కంపెనీలు ఎక్కువగా ఇండియా, చైనా వంటి దేశాలకు చెందిన వృత్తి నిపుణులపై ఆధారపడి ప్రతి సంవత్సరం వేలాదిమందిని నియమించుకుంటాయి. 2025 సంవత్సరానికి గాను హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ గడువు మార్చి 22తో ముగుస్తుందని యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ తెలిపింది. ఫాం ఐ-129 (వలసేతర వర్కర్ వీసా పిటిషన్), ఫాం ఐ-907 (ప్రీమియం ప్రాసెసింగ్ సేవ కోసం)ను ఆన్‌లైన్‌లో ఉంచామని తెలిపింది.


## చిరుతిండి తినొద్దని మందలించిన తండ్రి ఉరేసుకుని చనిపోయిన బీబీఏ విద్యార్థిని



**డేస్క్, నేటిధాత్రి:**
క్షణికావేశం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తండ్రి మందలించాడన్న కోపంతో బీబీఏ చదువుతున్న ఓ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సిటీ సింధి కాలనీలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సింధి కాలనీకి చెందిన భూమిక వినోద్ ధన్వానీ బీబీఏ చదువుతున్నది. అయితే ఇటీవల ఆమెకు థైరాయిడ్ సమస్య ఉన్నట్లు తేలింది. దాంతో చిరుతిళ్లు తినొద్దని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో మంగళవారం చిరుతిళ్లు కొనుక్కుని తింటున్న భూమికను తండ్రి మందలించాడు. దాంతో మనస్తాపానికి గురైన భూమిక కిచెన్‌లోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న ప్రతాప్ నగర్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పంజాబ్‌లో కల్తీ మద్యం తాగి నలుగురు మృతి

**డేస్క్, నేటిధాత్రి:**
పంజాబ్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపింది. సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు పోలీసులు బుధవారం వెల్లడించారు. దిర్బా పోలీస్ స్టేషన్ పరిధిలోని గుజ్రాన్ గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా, గతంలో కూడా రాష్ట్రంలో కల్తీ మద్యం సేవించి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 2023లో సంగ్రూర్‌లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు.



అదేవిధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.


## యునిలీవర్‌లో 7,500 ఉద్యోగాల కోత

**లండన్, నేటిధాత్రి:**
లండన్, బ్రిటన్‌కు చెందిన మల్టీనేషనల్ కంపెనీ 'యునిలీవర్' భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించనున్నది. కంపెనీ ఆధ్వర్యంలోని 'బెన్ అండ్ జెర్రీ' ఐస్ క్రీమ్ సంస్థను మూసేస్తున్నామని, ఇందులో 7,500 ఉద్యోగాల తొలగిస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. బ్రిటన్‌లో సబ్బులు, వ్యాసలీన్, టూత్‌పేస్టులు.. అనేక రకాల వినియోగ వస్తువుల్ని ఉత్పత్తి చేస్తున్న 'యునిలీవర్' కంపెనీలో దాదాపు 1,28,000 ఉద్యోగులు ఉన్నారు. 2022 ప్రారంభంలోనూ ఈ కంపెనీ 1,500మందిని తొలగించింది.





## కర్ణాటకలో ముగ్గురు అనంతపురం వాసులు ఆత్మహత్య

**అమరావతి, నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు కర్ణాటక లో ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదం నింపింది. కర్ణాటకలోని మలసంద్రం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో ఇద్దరు చిన్నారులను ఓ తల్లి మంటలో వేసి ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. మృతులు అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం రంగచేడు వాసులుగా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## పాకిస్థాన్‌ను వణికించిన భూకంపం



**పాకిస్థాన్, నేటిధాత్రి:**
పొరుగుదేశం పాకిస్థాన్ లో మరోసారి భూకంపం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున పాక్ ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలో భూమికి 105 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.5గా నమోదైనట్లు వెల్లడించింది. తెల్లవారుజామున 2:57 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నట్లు పేర్కొంది. కాగా ఈ భూకంపం ధాటికి ఇస్లామాబాద్, లాహెూర్, ఖైబర్ ఫఖ్తుంఖ్వాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రకంపనలు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. కాగా, పాకిస్థాన్‌లో ఇటీవలే వరుస భూకంపాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గత నెల 17న ఇస్లామాబాద్ సమీపంలో 4.7 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. అలాగే ఈ ఏడాది జనవరిలో 4.3తీవ్రతతో ఒకసారి, 6.0 తీవ్రతతో మరోసారి భూకంపం సంభవించింది.

## పూలు తెంపే రోబో.. మూడు షిఫ్టుల్లో పని

**డేస్క్, నేటిధాత్రి:**
వారాంతపు సెలవులు తీసుకోదు. మూడు షిఫ్టుల్లో పని చేస్తుంది. యజమాని అప్పగించిన పనిని పూర్తి చేసి శభాష్ అనిపించుకుంటుంది ఈ రోబో. నెదర్లాండ్స్‌లోని ఓ తులిప్ పూల తోటలో ఒక వ్యక్తి పూలు తెంపేందుకు అధునాతన రోబోను వినియోగిస్తున్నాడు. ఈ రోబోకు తన మాజీ ఉద్యోగి పేరైన థియో అని పెట్టాడు.



## మెపా రాష్ట్ర కార్యదర్శిగా దండు చిరంజీవి నియామకం.

**నర్సంపేట, నేటిధాత్రి:** ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి దండు చిరంజీవి ముదిరాజ్ ను మెపా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్,ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ జగన్ మోహన్ ముదిరాజ్ ముదిరాజ్ లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని ,రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికపట్ల తనపై మరింత బారం పెరిగిందని చెప్పారు.



# ఏది మంచి? ఏది చెడు?

పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.



**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన
మలబద్ధకం
వాంతులు
తలనొప్పిజి
పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉపయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ
గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ
తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది
శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం
గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ
క్యాలరీలు కొవ్వుగా మారతాయి
అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

# చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం



చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్దాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చుడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!



మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.


కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది.

విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్జూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.

## Do you want to purchase a House in Hyderabad Episode - 3







# What happened in Road No-14 Banjara Hills?

Hyderabad, Netidhathri :

It is Banjara Hills Road No: 14. Once this place was covered with full of stones. Now it transformed into a place where wealthy people live. That was the period of Chief Minister Chenna Reddy. At that time South India cine awards function was going on in Chennai. Received invitation from Cine personalities, Chenna Reddy attended that meeting. Speaking on that occasion he invited cine personalities to shift film industry to Hyderabad. He also assured them, if they come all facilities including land will be provided by the Government. He also told them that house sites will be given to cine workers. If entire film industry wants to shift, he gave assurance to accept any proposals they put forth. After that, cine people began to come to Andhra Pradesh for film productions and used to return back to Chennai (then Madras). This caused heavy burden on cine producers with exorbitant costs. Even actors also faced lot of problems. In this background producers asked then Andhra Pradesh Government for sites to construct studios. Immediately Chenna Reddy responded positively and asked them for proposals. After receiving permissions Annapurna, Ramanaidu, Sarathi, Padmalaya studios constructions successfully completed. At that time then Government also gave site for Bhagyanagar Studio construction. That is now Road No: 14. There studio continued for some time. Films shootings were held there, but not in full-fledged form. In the course of time Banjara Hills once forest area totally transformed into concrete jungle. With this site costs abnormally increased. With the construction of Ramoji film city, film shootings in other studios gradually reduced in number. In such circumstances illegal constructions started in the studios like Annapurna. Really speaking, the site allocated for film shootings, shall be utilised for that purpose only. Selling or doing any constructions can be treated as illegal. Looking at the illegal constructions at Annapurna studio, the owners of Bhagyanagar studio sold out their land to Raghavendra constructions.

During the time of United Andhra Pradesh, these lands did not have much value. But after the formation of Telangana there was no single yard of land in Banjara hills area. Like that number of buildings constructed. Only some people know about once existed Bhagyanagar Studio in that area. Most of the people now forget about that studio. This has become a boon to Raghavendra constructions. Then town planner and Tahasildar extended their cooperation. With that Bhagyangar Studio owners sold out their site. As per rules in that place no constructions shall be taken place. Otherwise Government has the power to take such land under its possession. But after the formation of separate state city planner belongs to GHMC extended his full support and gave permissions to Raghavendra constructions to launch its construction activities. Behind the Bhagyanagar Studio there lies 1000 yards Government land. Now the Raghavendra Constructions Company occupied those 1000 acres of land with the cooperation extended by then MRO. Like that Raghavendra Constructions Company succeeded in making all related officials in favour of it. Not only that Government land but also 20 feet nala that present before that site, now shrink to 4feet. This favour also completed with the help of GHMC workers. Without involving themselves, the company has done silently without arising any problem.




Looking this, local people submitted their applications regarding this episode. None of the official's responded and reluctant to show files regarding this. Not only that, Tahasildar threatened them 'if you want you can search for files in the rooms'. No official cooperated with the local people. Concerned officials failed to stop the illegal constructions made by Raghavendra Construction Company in Studio land. Not only that the company also illegally occupied 1000 yards of Government land. 'Neti Dhatri' previously exposed this scam. But there was no response from the officials. If consulted any official, 'I was not present at that time', this is the answer receiving. Everybody knows who were responsible for this scam. But none of them move their lips. Now Chief Minister Revanth Reddy announced that, illegal occupations in Government will not be tolerated and stern action will be taken. Still officials are indifferent to take action.

Officials are also negligent towards the applications submitted by people in this regard. Hundreds of crores of worth land occupied and shared by private persons. They are minting money by selling such land with highest cost. Even now Government shall act decisively and resort to stop the illegal constructions at Bhagyangar Studio. At first Government shall take the land into its possession. In the name of constructions, illegal occupants increased and they are putting their every effort to take the land into their possession. This is the reason lands in surrounding areas of Hyderabad got some problems. Illegally occupying the lands and taking bank loans, in the name of realtors resort to construct skyscrapers. Such builders will sell the apartments in the land they constructed, return back with huge profits. Now Chief Minister Revanth Reddy gave assurances to stop such illegal constructions. Let us see how far he will get success in fulfilling his assurance.


Scan QR to hear and read this news in our Natidhatri

# మాయా ప్రపంచపు మైనింగ్ రాజ్యం ఎపిసోడ్ - 2




## కోట చుట్టూ కోట్లల్లో గ్రానైట్ వ్యాపారం!


# ప్రజల ప్రాణాలు గాలిలో..



# గ్రానైట్ వ్యాపారం కోట్లలో..







హైదరాబాద్, నేటిధాత్రి:
కొండకోనల్లో ఏం దాగి వుందంటే చరిత్ర ఆనవాళ్లున్నాయని నిన్నటి తరం గొప్పగా చెప్పుకునేది. కాని ఇప్పుడు కొండ కోనల్లో ఏముందంటే గనులున్నాయని, వాటిని అమ్మితే కోట్లొస్తాయని చెబుతున్నారు. వ్యాపారం లెక్కలేసి ఎంత లాభమొస్తుందో చెప్పేస్తున్నారు. చరిత్రదే ముంది చింపేస్తే చిరిగిపోతుందనేంత గొప్పవాళ్లు తయారౌతున్నారు. కొండను చూస్తూ కూర్చుంటే ఏమొస్తుంది? తవ్వితే బంగారమౌతుంది. అమ్ముకుంటే కోట్ల సంపద వచ్చి చేరుతుంది. కొండ, బండ కదా! ప్రకృతి సంపద కదా! అని నిన్నటి తరం కాపాడిరది. పర్యావరణం కాపాడుకున్నారు. చరిత్రను నిలబెట్టారు. తర్వాత తరాలకు మేలు చేశారు. కాని ఇప్పుడు విధ్వంసమే అభివృద్ది అనుకుంటున్నారు. కొండలు తవ్వి కోట్లు సంపాదిస్తున్నారు. బండలు అమ్ముకొని బడా వ్యక్తులౌతున్నారు. ఇదే ప్రగతి మార్గమంటున్నారు. అంతే కాదు నిన్నటిదాకా జనజీవనానికి అండగా వున్న కొండను కళ్లముందే కరిగిస్తున్నారు. కొండ ఆనవాలు కూడా లేకుండా చేస్తున్నారు. అది కూడా వదిలేయడం లేదు. అక్కడ కూడా రియల్ వ్యాపారం సాగిస్తున్నారు. బిల్డింగులు కట్టేస్తున్నారు. ప్రకృతి దగ్గరకు వెళ్లాల్సిన మనుషులు, ప్రకృతిని దూరం చేసుకుంటూ, దాన్ని ఆక్రమించుకుంటూ పోతున్నారు. పచ్చని ప్రకృతి సంపద లేకుండా చేస్తున్నారు. ప్రకృతి విధ్వంసమైతే మనకేంది...తర్వాత తరాలు ఏమైతే మనదేంపోతుంది? అదే గ్రానైట్ వ్యాపారుల ఆలోచనతౌతోంది. చేయడానికి వ్యాపారాలు ఎన్నో వున్నాయి. కాని గ్రానైట్ కొండలు తవ్వితేనే కోట్లొస్తున్నాయి. మరి ఇతర వ్యాపారాలెందుకు చేస్తారు. ప్రకృతి విధ్వంస పాపాలు ఎందుకు మూట గట్టుకుంటారు..

అది కరీంనగర్ జిల్లా...ఎలగందుల కోట..తెలుగు వారికి తొలి ఆనవాలు కరీంనగర్. తొలి రాజరికపు పునాదులు. శాతవాహన రాజులకు పుట్టిల్లు. ఎంత గొప్పది నా తెలంగాణ చరిత్ర అని గొప్పగా చెప్పుకోవడం కాదు. దాన్ని కాపాడుకోవాలి. కొన్ని వందల సంవత్సరాలు కాపాడి, ఇచ్చిన పూర్వీకులకు కృతజ్ఞత తీర్చుకోకుండా, రేపటి తరానికి శాపాలను మిగుల్చుతున్నాం. నెత్తుడి కూడుతో కడుపు నింపుకుంటున్నాం. మరో తరం నాశనానికి కారణమౌతున్నాం. చరిత్రకు సాక్ష్యాలు కాల చక్రంలో మునిగిపోవడం వేరు. కాల గమనంలో కనుమరుగవడం వేరు. కాని మనమే చరిత్రను ద్వంసం చేస్తే. విధ్వంసానికి మనమే శ్రీకారం చుడితే వచ్చే తరానికి ఏం ఇస్తాం..ఏం మిగుల్చుతున్నాం..ప్రజలకు బాద వుంది. కాని పాలకులకు ఏం సోయి వుంది? అన్నదే ఇక్కడ మిగిలిన ప్రశ్న.

ఇప్పటి కరీంనగర్‌కు ఒకప్పుడు ఎలగందులు రాజధాని. రాజులేలిన భూమి. ఎగలందుల కోట. ఒక చరిత్రక ఆనవాలు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మర్చిపోయి, వ్యాపారం పేరుతో ప్రైవేటు వ్యక్తులు సంపదను దోచుకుంటున్నారు. పాలకులు సహకరిస్తున్నారు. సంపద వెలికి తీయకపోతే సమాజమెట్ల బతుకుందని అనేంత దర్మార్గం పెరిపోతోంది. సంపద సృష్టించాలని పెద్దలు కోరుకుంటే, సందప విద్వంసం చేసుకుంటూ ముందుకు పోతున్నాయి. కరీంనగర్‌కే తెలమానికమైన ఎలగందుల కోట చుట్టూ వున్న పరిసర గ్రామాలలో లెక్కలేనన్ని కొండలున్నాయి. వాటి కింద గ్రానైట్ బండలున్నాయి. కాని ప్రకృతి సందప. దాని మీద ఆధారపడి బతకాలే గాని, దాన్ని ధ్వంసం చేసి బతకొద్దు. దాని హద్దులు చెరిపేయొద్దు. దాన్ని కాలగర్భంలో కలిపేయొద్దు. కాని ఇక్కడ జరుగుత్నుది అదే. కొన్ని దశాబ్ధాలుగా ఈ కొండలను కొల్లగొడుతున్నారు. ఆఖరుకు ఎలగందుల అనే పేరునే చెరిపేస్తున్నారు. ఊరును వల్ల కాడు చేస్తున్నారు. చెరువును చెల్లా చెదరు చేస్తున్నారు. కోటను కనుమరుగు చేస్తున్నారు. చరిత్రకు సాక్ష్యంగా లేకుండా చేస్తున్నారు. పర్యావరణం పాడు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోంది. కరీంనగర్‌కు ఆనుకొని వున్న గ్రామాలలో వున్న గ్రైనైట్ వ్యాపారులు, అక్కడి నుంచి తొలగించి తెచ్చిన బండలను ఎలగందుల చెరువు సమీపంలో శుద్ది చేస్తుంటారు. కట్టర్లసాయంతో వాటికి సానపెడుతుంటారు. అందుకు నీరు కావాలి. ఆ నీరు ఎలగందుల చెరువు నుంచి కావాలి. వ్యర్ధాలు వదిలేందుకు కూడా ఓ చోటు కావాలి. అది కూడా ఎలందుల చెరువే పనికొచ్చింది. గతంలో ప్రభుత్వాలు అనుమతినివ్వలేదు. రాను రాను అధికారుల నిర్లక్ష్యం, ముడుపుల బాగోతం, పాలకులకు అందే నైవేద్యాన్ని బట్టి సాగుతోంది. ఇప్పుడు చెప్పలేనంత దుర్మార్గం జరుగుతోంది.

గ్రానైట్ కట్టర్ల మూలంగా వెలువడే రాతిపొగ పల్లెల్లో పంటలు ముంచేస్తోంది. పంటలను నాశనం చేస్తోంది. ప్రజలను పగపడుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది. చెట్లు ఎండిపోతున్నాయి. రోడ్లు నాశనమౌతున్నాయి. మనుషుల ఆరోగ్యాలు పాడైపోతున్నాయి. నేత్ర, శ్వాససంబంధ వ్యాధులు పెరిగిపోతున్నాయి. ఆఖరుకు అవి క్యాన్సర్‌గా మారిపోతున్నాయి. అయినా ఎవరికీ పట్టడం లేదు. అసలు సాధారణంగా ఏదైనా తగలబడితే వచ్చే పొగతోనే ఊరితిత్తులు చెడిపోతుంటాయి.. అలాంటిది గ్రానైట్ నుంచి వచ్చే సన్నని రాతి పొగ ప్రజల ఊపిరితిత్తుల్లో నిండిపోయి, ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడంలేదు. ఇదిలా వుంటే ఎలగందుల చెరువు అన్నది ఒక చారిత్రక ఆనవాలు. దాని ద్వారా కొన్ని వందల సంవత్సరాలు కరీంనగర్‌కు కూడా మంచినీటి వనరు. ఎల్‌ఎండీ నిర్మాణం జరక్కముందు ఆ చెరువే చుట్టుపక్కల గ్రామాలకు ఆదెరువు. కాని దాన్ని కూడా వదలడం లేదు. ఆ చెరువు మీద ఆధారపడి కొన్ని వందల కుటుంబాలు జీవనం సాగిస్తుంటాయి. వారి జీవనోపాదిని కూడా దెబ్బతీస్తున్నారు. చురువు నీటిని వాడుకుంటూ చెరువులో గ్రానైట్ కటింగ్ తర్వాత మిగిలిన రాళ్లను, రప్పలను చెరువులో వేస్తున్నారు. చెరువు ఆనవాలు లేకుండా చేస్తున్నారు. అటు చెరువు నీటిపై తేలియాడుతున్న గ్రానైట్ పొడి, చెరువు చుట్టుపక్కల నుంచి చెరువును ముంచేస్తున్న రాళ్లతో త్వరలోనే చెరువు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి వుంది. చెరువు సగం ఇప్పటికే చెదిరిపోయింది. ఎక్కడ చూసిన గ్రానైట్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. దాంతో మంచి నీటి చెరువు కాస్త మురికి చెరువగా మారిపోయింది. జలజీవవానికి ఆటంకం కలిగింది.

ఎలగందుల చెరువు మీద ఆదారపడి కొన్ని శతాబ్ధాలుగా ముదిరాజ్‌లు జీవనం సాగిస్తున్నారు. వారి జీవనోపాధి అయిన మత్స్య సంపద చేతికందకండా చేస్తున్నారు. వారి పొట్టకొడుతున్నారు. వారికి జీవనోపాదిని దూరం చేస్తున్నారు. వారి నోటి కాడ కూడును లాగేసుంకుటున్నారు. వృత్తిలో కడుపునింపుకునేవారికి ఆకలి పెంచి, వారి జీవితాన్ని దహించి, వ్యాపారులు కోట్లు సంపాదిస్తున్నారు. మత్స్య కారులను రోడ్డున పడేస్తున్నారు. ఒక్క గ్రానైట్ వ్యాపారి కోసం అటు రైతులను, ఇటు ముదిరాజ్ జీవితాలు దుర్భరం చేస్తున్నారు. వారికి జీవనోపాది లేకుండా చేస్తున్నారు. ప్రభుత్వానికి పర్యావరణం పట్టడం లేదు. కోటను పర్యావరణ కేంద్రంగా సుందరీకరిస్తే, గ్రానైట్ వ్యాపారాలకు తావుండదు. అందుకే ఎలగందుల కోట శిథిలమౌతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారు. తరతరాలకు చెరగని చిరునామగా వుండాల్సిన ఎలగందుల కోట, దాని పరిసరాల చరిత్ర, గ్రానైట్ సంపదను కాపాడాల్సిన బాద్యత పాలకులు విస్మరిస్తున్నారు. తాత్కాలిక సంపద కోసం, వారసత్వ సంపదలను నాశనం చేస్తున్నారు. జీవన వైవిద్యాన్ని ద్వంసం చేస్తున్నారు. ప్రకృతి కాపాడాల్సిందిపోయి, కనుమరుగు చేస్తున్నారు. పిడికెడు మంది వ్యాపారుల కోసం లక్షల మంది ప్రజల ఉసురు పోసుకుంటున్నారు. వారి జీవితాలతో చెలగాటమాడు కుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. ఎలగందుల లాంటి కోటను సంరక్షించి, దానికి పూర్వ వైభవం తెచ్చిపెడితే, కొన్ని తరాల వరకు సందపను అందించే పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుంది. ప్రకృతికి మనం కాపాడుకుంటే, జనజీవ నాన్ని అది కడుపులో పెట్టుకుంటుంది. ప్రకృతిని ధ్వంసం చేస్తే జనాన్ని తనలో కలిపేసు కుంటుంది. ఇదే సత్యం. అది గ్రహించకపోవడం మన ఖర్మం. ప్రకృతి ప్రేమికులారా కళ్లుతెరవండి! పర్యావరణ వేత్తల్లారా..కదం తొక్కండి!! ముదిరాజ్‌లారా ముందడుగు వేయండి!!! చెరువు సకల సంపదలకు నెలవు.

కాపాడుకుంటేనే బతుకు!! వ్యాపారులను తరిమేస్తేనే చెరువుకు రక్షణ..లేకుంటే లేకుంటే మీకు మీరే భక్షణ!!







మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999